# చీకటి సవ్వడి

ఓ. రామచంద్ర రాజు



గ్లాసులో విస్కీపోసి నీళ్లు కలిపింది. అతడామె చేతికేసి ఆత్రంగా చూస్తున్నాడు.

గ్లాసు అట్లే చేత్తోపట్టుకొని, కడుపులో నుండి ఎగదన్నుకొని వస్తున్న అసహ్యాన్ని అణిచిపెట్టి 'ఎందుకింతగా దిగజారిపోయావు?' అంది.

ఆమాటలతడికి పంటికింద రాయిలా తగిలి 'అబ్బ తొందరగా యియ్యరాదూ! తరువాత తీరిగ్గా మాట్లాడుకుందాం!' అన్నాడు గ్లాసుకోసం చేయి చాచి.

ఆమె అట్లే స్థిరంగా భర్తవైపు చూస్తూ 'ఫరవాలేదు, ఈ మందు అంతా నీకే కదా సమాధానం చెప్పు?' అంది.

సమాధానం తెలిసీ చెప్పలేని దోషిలా అతడు ఊగిసలాడుతున్నాడు. నేర నిర్ధారణ చేయాలని పట్టుదలతో ఉన్న న్యాయవాదిలా ఆమె ప్రయత్నిస్తూ ఉంది.

ఊరు అప్పుడే సద్దుమణిగింది.



## అందాల కాంతిపుంజాలు

లాకెట్టు లోలాకులతో వేలాడదీసి, సుకుమార కురులన్నీ కొప్పుజుట్టి 'కేన్స్' జ్యూరీ సుందరికి కుడివైపునున్న గాంగ్‌లీ భామ అందాలు పిండారబోయగా.. గుణకారపు గుర్తు గౌనువేసి, కేశసంపదను పాయలుచేసి మునిపంటి అందాలను మురిపంగా చూపిస్తూ ఎడమవైపు నిల్చున్న లెటీషియా కాస్టా అందం కాంతిపుంజమే అయింది. నడివీపున నాడామ్ముళ్లేసి నాభిపైన కంతపెట్టి ఒంటిసంపదనంతా ఒరగా చూపిస్తోన్న ఐశ్వర్యను పొగడతరమా.. చూడతరమా..

ఫ్రెంచ్ రివేరియాలో జరుగుతున్న 57వ కేన్స్ చలనచిత్రోత్సవ అందాలలో ఇదోభాగం మాత్రమే. మెరుపులీనే మోడల్స్ మధ్యన కాంతులీనే కేన్స్ సుందరి.. ఆడియన్స్‌లో ఆనందలహరి..

వ్యవహారమేమిటో వినిపోవాలని చాటునుండి తొంగిచూస్తున్నట్టుగా వెన్నెల ఆ మల్లెచెట్టు సందుల్లో నుండి వారి మీద పడుతూవుంది. స్వచ్ఛమైన తన మనసుపై ఎందుకిలా మచ్చలుపడి జీవితం వికారంగా తయారైందోననే వెగటుతో అతడు.

'తన వ్యక్తిత్వాన్ని కించపరుచుకొనే ఒక విషయాన్ని ఇతరులకు చెప్పుకోలేక దాన్ని జయించలేక సతమతమయ్యే వ్యక్తిని ఆ స్థితికి కారణమైనవారు నిలదీస్తే' అతడా సందిగ్ధంలో కొట్టు మిట్టాడుతున్నాడు.

'ఆ విస్కీ లేందే బతకలేనే, ఆమాదిరైంది నా బతుకు' నోరు పెగుల్చుకొని అర్థం చేసుకోమని అర్థిస్తున్నట్టుగా అన్నాడు. ఆమెకు వళ్లు మండింది.

'మన పెళ్ళికి ముందు గూడా నేను లేనిది బతకలేనన్నావు గుర్తుందా?'

అతడాగలేకపోయాడు. నోట్లో చుక్కపడనిదే క్షణం తట్టుకోలేనివాడిలా ఆమె చేతిలోని గ్లాసు లాక్కొని గబుక్కున తాగాడు. ఆమె భర్త దిక్కు జాలిగా చూసింది. ఆ చూపులో ఆమె గుండెల్లో ఉడుకుతున్న బాధంతా గోచరించింది. ఆ చూపుల తాకిడికి తట్టుకోలేక ముఖం మరల్చి బాటిల్‌లో మిగిలివున్న ద్రవం చాటున అతడి మనసుని దాచుకున్నాడు.

కడుపులో పడిన విస్కీ కొంచెం కొంచెంగా మెదడులోకి మత్తుగా ప్రవేశించింది. తనలో తను గొణుక్కుంటున్నట్లుగా అన్నాడు. 'అప్పుడేమో నీతోటిదే జీవితమనుకున్నాను. ఇప్పుడేమో... ఈ నాల్గుచుక్కలు మండే గుండెలను తడపకపోతే శాంతిలేదు. అసలీ నాలుగేండ్లు బతికున్నానంటే ఈ మందువల్లే'. అతడి పెదవులు వణుకుతు న్నాయి. వేళ్ళు శక్తి హీనంగా కంపిస్తున్నాయి.

అసహ్యం నిస్సహాయతగా మారి 'నేను కువైటుకు పోకపోతే సంసారమే లేదన్నాడు ఇప్పుడు తాగకపోతే బతుకే లేదంటున్నాడు ఇదంతా నా తలరాతగాక ఇంకేమిటి?' మౌనంగా ఆమె రోదించసాగింది. అతడు మత్తుముసుగులో మౌనాన్ని ఆసరాగా చేసుకొని కునికి పాట్లు పడుతున్నాడు. ఆమె రోదించి రోదించి కన్నీటి కుండ కరిగి నేలలోకి ఇంకిపోయినట్టు గతంలోకి మరలిపోయింది.

* * *

రాజ్యలక్ష్మి ఆ యింటికోడలైనపుడు అత్తామామల ఆదరింపులను జూసి ఆనందపడింది. ఆడబిడ్డల అనురాగాలకు వుప్పొంగిపోయింది. బావగార్ల ఆత్మీయతలకు, తోడికోడళ్ళ అభిమానాలకు పులకించిపోయింది. ప్రేమించి పెళ్ళి చేసుకొన్న భర్త విష్ణుమూర్తిగా కన్పించాడు.

అత్తగారిల్లు నిత్య కళ్యాణం పచ్చతోరణంలాగా ఎప్పుడూ పాడిపంటలు, పనిమనుషులతో కళకళలాడుతూ వూర్లోని సందడంతా ఆ లోగిలిలోనే వుండేది.

ఐదుమంది అన్నదమ్ముల్లో సురేష్ ఒక్కడే ఆ యింట్లో డిగ్రీ చదువుకున్నాడు. అందరికంటే చిన్నవాడు అయినందువల్ల సుకుమారంగా చదువు సంధ్యల్లో మునిగి ఎండముఖమెరుగని వాడైనందువల్ల అతడిని అందరూ మురిపెంగా చూసుకునేవారు. బంగారానికి తావి అబ్బినట్టుగా సురేష్‌కు అందచందాల రాశి రాజ్యలక్ష్మి భార్యగా దొరికింది. ఆ జంటను చూసి యింట్లో వాళ్ళందరూ ఎంతో ముచ్చటపడేవాళ్ళు. అపురూపంగా చూసుకునేవాళ్ళు. అలా సాగి ఐదారేండ్లు అనుకోకుండానే గడిచిపోయాయి.

అయితే కాలం ఒకే తీరుగా సాగదు.

బతుకు ఒకే దారిలో నడవదు.

అట్లా సాగితే అదికాలం గాదు, నడిస్తే అది బతుకే గాదు.

ఇద్దరాడ బిడ్డలకు పెళ్ళిళ్ళైపోయాయి. అత్తమామలు గతించిపోయారు. ఐదుమంది అన్నదమ్ములకు తలా యిద్దరు ముగ్గురు సంతానం కలిగేటప్పటికి 'నా' అనే స్వార్థం ప్రవేశించి – ఎవరి భాగం వాళ్ళు పంచుకున్నారు. ఉమ్మడిగా 'పెద్దదిగా' అన్పించిన ఆస్థి ఎవరి వాటా వాళ్ళకొచ్చేటప్పటికి 'చిన్నదిగా'నే కన్పించింది.

వయసు పెరిగేకొద్దీ జీవితం విలువ తెలుస్తుంది.

స్వయంగా సంపాదిస్తేనే ఆస్థి విలువ అర్థమౌతుంది.

స్వంతంగా చేసుకొంటే వ్యవసాయం అతకను గతకను సరిపోతుంది. మరి కూలి మనుషులను పెట్టి చేయించాలంటే పంట బాగాపండాలి ఖర్చుకు వెరవని సంసారమైనా కావాలి. సురేష్ ఆదాయం రాను రాను వ్యయం క్రిందికి మారింది.

రెండేళ్ళు పంటలు తెగుళ్ళబారిన పడి, పెట్టిన ఖర్చు భూమిలోకి యింకిపోయింది. గోరుచుట్టుపై రోకటి పోటులా ఎక్కడెక్కడి భూములో సాగులోకి వచ్చి అందరూ సబ్‌మెర్సిబుల్ మోటర్లు బిగించేటప్పటికి సురేష్ బావి ఎండిపోయింది. తను కూడా అప్పు చేసి సబ్‌మెర్సిబుల్ బిగించక తప్పలేదు.

ఆశ ఆరవై రోజులు, మోహం ముప్పై రోజులన్నట్లుగా ఓయేడు పంటకు సరిపోయిన నీళ్ళు, రెండో ఏడు తక్కువై పంట అరకొరగా పండింది. మూడో ఏడు బొటా బొటిగా వచ్చి ఆగిపోయాయి.

అప్పులు ఆవురావురంటూ వడ్డీలతో పెరిగి భూతాల్లాగా చుట్టుముట్టాయి. దిక్కు తెలియక ఇంటిల్లి పాది దిక్కులు చూడ్డం మొదలై అప్పులిచ్చిన వాళ్ళ అదిలింపులు ఛీదరింపులతో కాలం బరువుగా సాగుతూవుంది. మిగిలిన అన్నదమ్ములు ఎవరి సంసారాలతో వాళ్ళు తలమునకలై వున్నారు.

ఓ రోజు రాత్రి భోజనాలైన తరువాత ఇల్లు సర్దుకొని వచ్చిన రాజ్యలక్ష్మికి భర్త హుషారుగా కన్పించాడు. 'ఏదో ముల్లెదొరికి నీ అప్పులన్నీ తీరిపోయినట్లుగా ఎందుకింత సంబరంగా వున్నావు?' ముసిముసిగా నవ్వుతూ అడిగింది.

'అప్పులప్పులంటున్నావు రెండేళ్ళలో చూడు నా తడాఖా, అన్నీ తీర్చేసి నేనే అడిగిన వాళ్ళకు అప్పులిస్తా'.

'నిజమే! ఎంత కష్టంరానీ, ఎన్ని నష్టాలురానీ మనిషి ఆశతోనే బతకాలి. ఈ ఆశను మనుషుల్లో

ఎగదోసి బతికేస్తూ వుంటారు జ్యోతిష్కులు. నీకెవడు బోధించాడో మరి'

'ఛా!ఛా! నాకెవడూ చెప్పలా'.

'మరెట్లా సంపాదిస్తావ్?' మంచంమీద దుప్పటి సర్ది భర్త ముఖంలోకి చూస్తూ నిలబడి అడిగింది.

'సింపుల్' భార్య చేతి గాజులు సవరిస్తూ 'ఇదిగో శ్రద్ధగా విను' అన్నాడు. ఆమెలో ఆసక్తి పెరిగి ఏమై వుంటుందబ్బా! అని కన్నార్పకుండా చూస్తూవుంది.

'మనిద్దరం రెండేండ్లు దూరంగా వుంటే చాలు' అన్నాడు. రాజ్యలక్ష్మికి అయోమయంగా తోచింది. ఆమెకర్థం కాలేదని మళ్ళీ అదే చెప్పాడు. ఏదో ఉపద్రవం ముంచుకు రాబోతున్నట్లుగా రాజ్యలక్ష్మి భయపడింది. ఆమె తేరుకోకముందే అతను చెప్పాడు. 'అదేనే ఎర్రిమొహమా! కువైటుకుపోయి రెండేండ్లు కష్టపడితే చాలు అప్పులు గిప్పులు హుష్‌కాకి' ఆమె అట్లే మంచంలో కూలబడింది.

భర్త మాటలు ముందు భయాన్ని కల్గించినా ఆ తరువాత ఆలోచన రేకెత్తించాయి. అటుపైన ఆవేదనతో కూడిన ఊరడింపునిచ్చాయి.

సరే! ఈ రెండేండ్లు బిడ్డలను పట్టుకొని ఇరుగు పొరుగులతో మాటపట్టింపులకు పోకుండా నెట్టుకొస్తే సరిపోతుందిలే అని తనకు తానే సమాధానం చెప్పుకుంది.

'ఏమంటావ్?' భార్యముఖాన్ని చేతుల్లోకి తీసుకుంటూ అన్నాడు. కన్నీళ్లు తగిలాయి. 'ఇంతకే ఏడ్చితే ఎట్లా? జీవితమన్న తరువాత ఆటుపోట్లు తప్పవుగదా!'. ఆమెను ఆప్యాయంగా బుజ్జగించాడు.

'అవును అన్నీ మాట్లాడివచ్చినా. రేపు బ్రోకర్ వస్తాడు. అతడికి ఫోటోలు యిచ్చి పంపిస్తే పాస్‌పోర్ట్, వీసా అన్నీ తనే చూసుకుంటాడు. ఓ రెండు మూడు నెలల్లో బయలుదేరాల్సివుంటుంది. ఇంట్లో పనికే, మంచి సేట్ దగ్గరికే పంపుతానన్నాడు, రేపు బ్రోకర్‌తో పాటి ఇద్దరమూ కడపకుపోయి ఫోటోలు తీయించుకువస్తాము పెందరాళేలెయ్యి' అన్నాడు.

''కడపకు నేనెందుకు?'

''కోవైటుకు పోయేది నువ్వేకదా!''

''నేనా....'' ఆమె పెనుగాలికి అల్లాడిపోయే ఆకులా వణికిపోయింది.


''అవును నువ్వే'' అతడు తాపీగా చెప్పుకుపోతున్నాడు. భర్త తనను ఏడ్పించేందుకు అనడం లేదుకదా! ఇది నిజమై ఉండదు! మాటలు పెగలక ఆమె ద్రవించిన శిలలా మూగబోయింది. అతడు చెప్తూనే వున్నాడు.

''నేనే పోదామనుకున్నాను మగోళ్లకిపుడు వీసా దొరడం కష్టంగా వుందంట ఖర్చు కూడా చాలా ఎక్కువంట. అదే ఆడోళ్లయితే పోయేందుకు ఖర్చులు, కొంత బ్రోకరుకు ఇస్తే సరిపోతుందంట. కొంతమంది సేట్‌లు అయితే మనం పెట్టుకుపోయిన ఖర్చులు కూడా ఆడోళ్ళకు తిరిగి ఇస్తారంట. ఇప్పుడున్న అప్పులకు తోడు నేను కువైట్‌కు పోతే తడిసి మోపెడవుతుంది. ఇంటి దగ్గర నువ్వు అప్పులోళ్ళకు సర్దిచెప్పుకోలేవు.

''రాజ్యలక్ష్మీ! మన ఇంటి పరిస్థితి తెలుసుకదా కాలం కలిసిరాలా, కోరితెచ్చుకున్న కష్టాలు కావు కదా!

''నీ అనుమానం నాకు తెలుసు. రాజంపేట సిద్ధిరాజు కూతురు, కోడలు అక్కడే ఉన్నారు. ఒంటిమిట్ట గోపాల్‌రెడ్డి భార్య కూడా పోయింది కదా! భయపడాల్సిన పనేలేదు.''

సురేష్ మాటలతో రాజ్యలక్ష్మి కొంచెం కుదటపడింది.



''కొవైటుకుపోయి వచ్చిన ఆడవాళ్లను ఏవిధంగా అనుకొంటున్నారో చూడలేదా?'' తన మనసులోని భయాన్ని అనుమానాన్ని బయటపెట్టింది.

''శీలము, పవిత్రతా అనేవి మనసుకు సంబంధించినవి. నీవెట్లాంటిదానవో నాకు తెలుసుకదా. ఏదేమైనా నీవు కువైటుకు పోకపోతే ఈ సంసారం గడిచి గట్టెక్కదు. నేను బతికి బట్టకట్టలేను. ఈ అవమానాలు భరించటం కంటే ఇంటిల్లిపాది ఇంత విషం మింగిచావడం మేలు. దానికంటే ఏదో ఒకటి చేసి బతకడం మరీ మంచిది కదా.'' అన్నాడు గద్గదికంగా. ఆ మాటలకు రాజ్యలక్ష్మి చలించిపోయింది. ఎట్లా బతికినవాళ్లు, ఎట్లా చితికిపోయారో తల్చుకొని కన్నీరుమున్నీరుగా రోధించింది. కన్నీటితో కడుపు నిండదు దుఃఖముతో దశ తిరగదు.

''కష్టాలను కన్నీళ్లను అనుభవించడమే జీవితం.''

ధైర్యంతో ఆపదలకు ఎదురీదడమే జీవితం.

* * *

బ్రోకర్ సత్తార్ వచ్చి రాజ్యలక్ష్మిని చూసి తలాడించాడు. రాజ్యలక్ష్మికి పై ప్రాణం పైనే పోయినట్లనిపించింది.

''అన్నా! అక్కను మూడు నెలల్లో రైలెక్కిస్తా'' అంతా తన చేతుల్లోనే వున్నట్లు తను అనుకుంటే ఏమైనా చేయగలను అన్నంత ధీమాగా పలికి, కొన్ని కాగితాల్లో సంతకాలు పెట్టించుకున్నాడు. ''నేను పంపించిన వాళ్లంతా అక్కడ సుఖంగా వున్నారక్కా! ఇప్పుడు వాళ్ళ మొగుళ్ళు రమ్మన్నా రామని కొంతమంది మొండికేస్తున్నారు. అంత హాయిగా వుంటాదక్కడ.'' రాజ్యలక్ష్మితో మాటలు కలేసుకుని ఆమె ఫోటోలు తీసుకుని అంతా అయిపోయినట్లుగా పలికి ఆమె దిక్కు మార్చి మార్చి చూసి వెళ్ళాడు.

ఆ తర్వాత అప్పుడప్పుడు వచ్చి పల్కరించి ఇదిగో అదిగో అని చెప్పిపోతున్నాడు. వచ్చినప్పుడల్లా ఆమెకేసి కళ్ళతోనే తడిమి చూడడం ఆమె గమనించకపోలేదు. ఆ ఖర్చు ఈ ఖర్చు అని కొంత పైకం తీసుకుని పోతున్నాడు. భార్య కువైటుకు పోయి డబ్బు పంపుతుందని పాతబాకీతో మొత్తం తీరుస్తానని సురేష్ ఇంకొన్ని అప్పులు చేశాడు.

మూడు నాలుగు నెలల తరువాత ఓ రోజు చీకటిపడే వేళ సత్తార్ వచ్చి ''వీసా వచ్చేసింది, పదోరోజే ప్రయాణం'' అని గంతులేస్తూ చెప్పాడు. వస్తూ- వస్తూ ఒక బ్రాందీ బాటిల్ తెచ్చి ఇంట్లోనే కూర్చుని తాగడం మొదలు పెట్టాడు. భార్యాభర్తలు ఇద్దరు ఎదురు చెప్పలేకపోయారు. అతడి బలవంతం మీద సురేష్ కూడా ఓ గుక్కెడు తాగాడు. సత్తార్ తాగుతూ ''తను ఎంతమందిని కువైటుకు పంపింది వాళ్లు ఎట్ల ఎట్లా బాగుపడింది తనను ఎట్లా పొగడ్తలతో ముంచెత్తింది'' చెప్పి చెప్పి విసిగించాడు.

''నేను కూడా బొంబాయిదాకా వస్తే బాగుంటుంది కదా'' అన్నాడు సురేష్ సత్తార్‌తో ఉండబట్టలేక.


''బాగుందన్నా బొంబాయి దాకా ఏమి ఖర్మ కువైటు దాకా వెళ్లొచ్చు. సేట్ ఇంట్లోకి తప్ప'' సత్తార్ వ్యంగ్యంగా అని ''నీ పిచ్చిగాని ఇంటి దగ్గర పిల్లలను వదిలి ఎందుకు నువ్వు?. ఆమె కథ నాకు వదిలేయ్. విమానం ఎక్కించి నేను వచ్చి చెప్తాను కదా'' అన్నాడు. మనసులో కొట్టుమిట్టాడుతున్న భయాలనూ అనుమానాలనూ అణగదొక్కి విధి చేతికి చిక్కిన నిస్సహాయుడిలా అయ్యాడు సురేష్.

* * *

బొంబాయి వెళ్ళే ప్రయాణికులతో సాగనంపేం

## పెట్రోలు వేట

అమెరికన్లు పెట్రోలు కరవొస్తుందేమోనని ఇప్పుడే భయపడుతున్నారు. మరో ఇరవై సంవత్సరాల వరకూ భయం లేదని, ఆ తర్వాత మన పరిస్థితేంటని మధనపడుతున్నారు. అందుకే సద్దాంపై యుద్ధం కూడా చేసిందని మరికొందరి వాదన. ఏది ఏమైనా వారి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. అలస్కా పర్వతాలలో పెట్రోలు నిల్వలున్నాయేమోనని నిత్యం పరిశోధనలు జరుపుతూనే వున్నారు. ఇంతవరకూ పెట్రోలు జాడ కనిపించనే లేదు. ఓ చోట మాత్రం తక్కువ నిల్వలున్నాయని కనుగొన్నారు. కాని ఆ పెట్రోలును బయటికి తీసేందుకన్నా కొనడమే మేలని తేలింది.



## శంకరగిరి

పచ్చదనానికి ప్రతీకగా కనిపించే ఈ కొండలు శ్రీనగర్‌కు సమీపంలో వున్నాయి. వీటినే శంకర్యాచార్య హిల్స్ అనికూడా అంటారు. జమ్ము కాశ్మీర్‌తో పాటు అజాద్ కాశ్మీర్ ప్రజలు కూడా ఇక్కడి వనసంపదతో జీవిస్తుంటారు. ఔషధాల నుంచి ఖరీదైన కలప వరకూ శంకరాచార్య కొండల్లోనే లభిస్తున్నాయి. అందుకే శంకరాచార్య గిరులకు పెద్ద పేరు.

దుకు వచ్చిన బంధు జనాలతో కడప రైల్వే స్టేషన్ కిటకిటలాడుతోంది.

యవ్వనాన్ని సంతరించుకోబోతున్న కూతుర్ని దగ్గరికి తీసుకొని హెచ్చరికలు చేసింది రాజ్యలక్ష్మి. చిన్నవాడైన కొడుకును గుండెలకు హత్తుకొని ధైర్యాన్ని చెప్పింది. తల్లిలేని పిల్లలెలా చెడిపోయేందుకు అవకాశముందో అలా కాకుండా తల్లికూడా తనే అయి సంరక్షించమని భర్తను వేడుకుంది. 'అయినా బతుకుదెరువు కానరాక గాని ఏ భర్త మాత్రం భార్యను పరాయిదేశం పంపగలడు?' ఆమె ఆలోచనల్లో ఉండగానే రైలు వచ్చి ఆగింది. ఆమె గుండెల్లో కొట్టుకుంటున్న రైళ్లు వేగం పుంజుకున్నాయి.

పిల్లలు ఆమెను వదల్లేక విలపించసాగారు. ''ఎక్కు! ఎక్కు!'' అని తొందర పెట్టసాగాడు సత్తార్. 'అది కల్లై ఇంట్లో వాలిపోతే ఎంత బాగుండును' వళ్లంతా చెమటలు పోసి అడుగు ముందుకు వేయలేక భర్త చేయి పట్టుకుంది రాజ్యలక్ష్మి. దీనంగా కాలకౌశికుడికి అమ్మి వేయబడిన చంద్రమతిలా భర్తను వదలలేక, వదిలి కదలలేక అట్లే నిలబడి పోయింది.

డోరు దగ్గర నిలబడి ''రా! రా! బండి కదుల్తోంది'' అని చెయ్యి వూపుతూ తొందరపెడుతోన్న సత్తార్ ఒక్క వుదుటున వచ్చి రాజ్యలక్ష్మి చెయ్యి పట్టుకొని ''ఇట్లా అయితే నువ్వు కువైటుకు పోయినట్లే. పద! పద'' అంటూ నడుము మీద చెయ్యి వేసి రైల్లోకి తోసినంత పనిచేసినాడు.

* * *

నాల్గు సుదీర్ఘమైన సంవత్సరాలను నాలుగు యుగాల్లా గడిపింది రాజ్యలక్ష్మి పరాయిపంచన బానిసలాగా బతికి గొడ్డులాగా చాకిరి చేసి ఎన్నో అవమానాలను ఇతరులకు చెప్పుకోలేని అవహేళనలను అధిగమించి 'ఏ పనిచేసినా తన భర్త బిడ్డల కోసమ'ని సమాధానం చెప్పుకుంది.

పడిన కష్టాన్నంతటిని 'ఉఫ్' మని ఊదేసి ఎంతో హుషారుగా ఇల్లు చేరిన రాజ్యలక్ష్మి ఇంట్లో పరిస్థితిని చూసి గుండెలు బాదుకుంది.

తాను ఒకటి తలిస్తే దైవమొకటి తలచింది. తాను ప్రాణం ఉగ్గబట్టి సంపాయించి పంపిన డబ్బు ఆ ఇంట్లో నిలచిన దాఖలాలు లేవు. అప్పులు అప్పులుగానే మిగిలాయి. లేని అలవాట్లకు దగ్గరై సంఘంలో గౌరవానికి దూరమయ్యాడు భర్త. దిక్కులేని పక్షుల్లా బిక్కు బిక్కుమంటూ దైన్యంగా బతుకుతున్న బిడ్డలను చూసి రాజ్యలక్ష్మి గుండె లవిసిపోయాయి.

తను ఇంటికి వచ్చిందే తడవుగా అప్పులోళ్ళు ఎగబడి కూడా తెచ్చిన కొంత పైకాన్ని వస్తువులను లాక్కెళ్ళారు. వీధిలోకి రావాలంటే తలకొట్టేసినట్లుగా వుంది. నడిసంద్రంలో తుఫానులో చిక్కుకున్న పడవలా తోచింది సంసారం.

* * *

అర్ధరాత్రి దాటింది మత్తులో సురేష్ అవాకులు చవాకులు పేలుతూనే వున్నాడు. ''ఎందుకేడుస్తావే? ఏమైందీ... అప్పులోళ్లొస్తే.... రానీ.... మళ్ళీ కువైటుకు పోయి సంపాయిస్తే సరిపోయ్.''

రాజ్యలక్ష్మి కోపంతో అట్టుడికిపోయింది. ఆ చెంపా ఈ చెంపా వాయించాలనిపించి తమాయించుకొంది. ''ఎందుకు? నీ తాగుడుకు తక్కువైందనా నాకు కొవ్వెక్కువైందనా?''

''ఏమో! నాకు తెలీదు నువ్వు ఇంట్లో వుంటే నాకేదో ఇదిగా వుంది. అయినా నేనెందుకీ మాదిరైనా... నీ వల్లనే. వాడా బ్రోకర్‌గాడు... అక్కడెవరెవరి చేతుల్లో.... అదంతా ఎందుకులే.... అతడింకేమీ చెప్పలేనట్లుగా నిద్రలోకి జారుకున్నాడు.

రాజ్యలక్ష్మికి భర్త ఎందుకింతగా దిగజారిపోయాడో అర్థమైంది. 'కువైటుకు పంపేటప్పుడు చెప్పిన నీతులన్నీ ఏమైనాయో! ఆనాటి అవసరం అది. కొంచెం కొంచెం డబ్బు ఇంటికి రాను మొదలయ్యేటప్పటికి దాని వెనుక భార్య దిగజారుడుతనం కన్పించింది.'

ఆలోచించి ఆలోచించి రాజ్యలక్ష్మి ఓ నిర్ణయానికొచ్చింది. వెంటనే ఇంట్లోకి వచ్చి నిద్రబోతున్న కూతుర్ని కొడుకుని దీపం వెలుగులో కళ్ళారా చూసింది.

* * *

ఎండ ముఖం మీద పడేటప్పటికి కళ్ళు చికిలించుకుంటూ లేచాడు సురేష్, రాత్రి కమ్మిన మైకం పూర్తిగా దిగిపోయింది. ''ఒరేయ్ చంద్రా'' అని కొడుకును పిలిచాడు. 'రాత్రి అంతా అయిపోయిందా లేక ఇంకా మిగిలి వుందా? అనుకొని బాటిల్‌కేసి చూశాడు. 'ప్చ్' అని పెదవులతో శబ్దం చేసి తిరిగి కొడుకుని పిలిచాడు.

ఇంట్లో అలికిడి లేదు మళ్ళీ అటువైపు తిరిగి పిలిచాడు. ఇల్లంతా నిర్మానుష్యంగా వుంది. వీధిలోకి చూశాడు. తల్లీ బిడ్డల జాడలేదు ''ఏమైనారు వీళ్ళు?''

రాత్రి రాజ్యలక్ష్మి ఏడ్చిన తీరు గుర్తొచ్చి ఎక్కడో ఏదో అనుమానం మొదలై క్షణం క్షణం పెరిగి పెద్దదయింది. వెంటనే లేచి పంచె సర్దుకొని ఇల్లంతా కలయదిరిగి వీధులోకి వచ్చి విచారించాడు. లాభం లేకపోయింది. 'ఏదైనా జరగరానిది జరిగివుంటే' అతడిలో ఒణుకు ప్రారంభమై గుండెల్లో గుబులు మొదలై కాలుగాలిన పిల్లిలాగా అటూ ఇటూ పరుగెత్తసాగాడు.

'ఈ అనర్థానికి కారణం తన చేతగాని తనం. అనవసరంగా లేని పోనివి ఊహించుకొని నేను చేజేతులా సంసారాన్ని నాశనం చేశానేమో! తనక్కడ ఎన్ని కష్టాలు పడిందో ఆలోచించనేలేదు.' తన్ను తాను నిందించుకుంటూ బావుల్లో వెతికాడు, పొలం దగ్గర చూశాడు.

ఏవేవో ఊహాగానాలు. ఏమైనారనే దిగులు ఏం జరిగిందోననే ఆందోళన అధికమై అతడు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ఊరంతా వెతికి రైలు పట్టాలు గుర్తొచ్చి వళ్ళంతా గగుర్పాటుతో ఆ వైపుగా అడుగులేశాడు. ''భార్యా బిడ్డలు కనిపిస్తే చాలు ఇక ఈ తాగుడు అసలేవద్దు. తలుచుకుంటే సిగ్గుగా వుంది.'' పరమనికృష్టంగా గడిపిన జీవితం రోతగా తోచింది. రైలు పట్టాల మీద వాళ్ళు కన్పించకూడదని కోటి దేవుళ్ళను మొక్కుకున్నాడు. పట్టాలకేసి ఆ వైపు ఈ వైపు పరుగెత్తి సందిగ్ధంలో నిలబడిపోయాడు.

దూరంగా రైలు కూత వినిపించింది. 'వాళ్ళను గురించి చెడు వార్త వినకముందే నేనీ రైలు క్రింద....'

అతడి గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయ్. ఒక్క క్షణం ... కాలం స్తంభించింది. ఆలోచనలు ఆగిపోయి అతడు శూన్యంలోకి చూశాడు. ఈ జీవితమింక చాలు' ఎక్కడా లేని నిరాశ ఆవరించి కాసేపు వణికిపోయాడు.

''నాన్నా...' ఎక్కడో నూతిలో నుండి అరుపు.

తన భ్రమ! కొడుకు మీది మమకారం.

అతడు పిచ్చోడిలాగా వెర్రిగా చూస్తున్నాడు. తిరిగి అదే పిలుపు. ఎక్కడో ఆశ చుట్టూ కలయ చూశాడు. చెరువు గుంతల్లోనుండి పరిగెత్తుకుంటూ కొడుకు. అతడిలో ఎక్కడలేని ఆనందం.

దుఃఖం ముప్పిరిగొని కళ్ళ నీళ్ళ పర్యంతమై కొడుకును కౌగిలించుకొని బోరుమన్నాడు. తనలో గూడు కట్టుకొని క్రుంగదీసి క్రుంగదీసి జీవచ్ఛవాన్ని చేసిన మాలిన్యమంతా కడిగేసినట్లుగా అయింది.

''అమ్మ... అమ్మ ఏదిరా?'' ఏమైందో తెలుసుకోవాలనే ఆరాటం. తన భార్యకేమీ కాకూడదని ఆతురత.

''రా.... చూపిస్తా...'' అని కొంత దూరం తీసుకుపోయి ''అదిగో అమ్మ'' అన్నాడు కొడుకు.

చెరువు గుంతల్లో మట్టి తట్టలు మోస్తూ కూలీలతో పాటు భార్యా కూతురు...

కసితో అడుగులు వేస్తూ తన శవం మీద మట్టి పోస్తున్నట్లుగా... వుంది.

★